స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇవిఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను రెవెన్యూ డివిజనల్ అధికారి సుధాసాగర్ శుక్రవారం పరిశీలించారు. నియోజక వర్గ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పట్టణంలోని వి ఎస్ ఎం కళాశాల్లో ఇవిఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లు , పరిసర ప్రాంతాల భద్రతను ఆయన పర్యవేక్షించారు. ఎక్కడ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయన పోలీసులకు సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, రామచంద్రపురం సి ఐ పి.దొరరాజు, ఎస్ఐ సురేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఆర్‌డిఒ సుధాసాగర్

విద్యాభివృద్ధికి ప్రాధాన్యత

- ఎంపీ చింతా అనురాధ
- జగనన్న విద్యాదీవెన నిధుల విడుదల
- జిల్లా వ్యాప్తంగా 33,502 మంది విద్యార్థులకు లబ్ధి
- పాల్గొన్న జెసి తదితరులు

లబ్ధిదారులకు విద్యా దీవెన చెక్కు అందజేస్తున్న ఎంపీ, జెసి తదితరులు

ప్రజాశక్తి-అమలాపురం

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోందని అమలాపురం పార్లమెంటు సభ్యులు చింతా అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ కృష్ణాజిల్లా పామర్రు లో జరిగిన కార్యక్రమంలో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్లోకి జగనన్న విద్యా దీవెన సొమ్ములు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లైవ్ లింక్ ద్వారా అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, జిల్లా జెసి నుపూర్ అజయ్, ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు వీక్షించారు. తదనంతరం జిల్లా కు సంబంధించిన లబ్ధిదారులకు మెగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ మన విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో పోటీపడి ఉద్యోగాలు సాధించే దిశ గా విద్యార్థులను తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తోందన్నారు. ఆ దిశగా రాష్ట్రంలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించవలసిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి జగనన్న విద్యా దీవెన కింద నిధులు తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లోకి ప్రభుత్వం నేరుగా జమ చేయడం జరుగుతోందన్నారు. ఉన్నత విద్యలో జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన తదితర పథకాలు అమలు చేస్తూ విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.

జిల్లా జెసి నుపూర్ అజయ్ మాట్లాడుతూ అక్టోబర్ - డిసెంబర్, 2023 త్రైమాసికానికి సంబంధించి జిల్లాలో 8,824 మంది ఎస్‌సి విద్యార్థులకు రూ.6,14,77,716, 188 మంది ఎస్టీ విద్యార్థులకు రూ.11,30,514, 13,413 మంది బిసి విద్యార్థులకు రూ.10,06,46,912, 2,343 మంది ఇబిసి విద్యార్థులకు రూ.2,22,45,936, 8,275 మంది కాపు విద్యార్థులకు రూ.6,85,18,007, 319 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు రూ.28,18,780, 140 మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు రూ.11,94,165 వెరసి జిల్లా వ్యాప్తంగా 33,502 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.25 కోట్ల 80 లక్షల 31 వేల 958 (25,80,31,958) జగనన్న విద్యా దీవెన పథకం కింద తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్ లోకి సిఎం జగన్ బటన్ నొక్కి జమ చేశారన్నారు. తల్లులు విద్యార్థుల ఖాతాల్లోకి జమ అయిన నిధులను వారం, పది రోజుల లోపు కాలేజీలకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎస్‌కెబిఆర్ కాలేజ్ అమలాపురం లో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న వినోద్ తన స్పందనను తెలియజేశారు.. ఆయన మాట్లాడుతూ ... ఒకప్పుడు వారి తల్లిదండ్రులు కాలేజీలకు ఫీజులు చెల్లించాలంటే ఇబ్బంది పడే పరిస్థితి ఉండేదని కానీ జగనన్న విద్యా దీవెన వసతి దీవెన పథకాల ద్వారా కాలేజీ ఫీజులతో పాటు, మెస్ ఫీజులు కూడా ప్రభుత్వం చెల్లించడం ఆనందంగా ఉందన్నారు. ఈ పథకాలు పేద విద్యార్థుల సైతం ఉన్నత విద్యను అభ్యసించడానికి సహాయపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ ఖాదర్, హితకారిణి సమాజం ఛైర్‌పర్సన్ కాశీ బాల ముని కుమారి, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీ హరి రామ్ గోపాల్, జి.సంపత్ రావు, అల్లవరం ఎంపిటిసి సభ్యురాలు పి.రాజేశ్వరి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జ్యోతిలక్ష్మి దేవి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వై.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు జరిగిన మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. **అమలాపురం** జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా అధికారులు 38పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా తొలిరోజు 10,713 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు హాజరయ్యారు. వీరిలో 2579 విద్యార్థులు ఒకేషనల్ విభాగం నుండి హాజరయ్యారు. **ముమ్మిడివరం.** ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు మండలంలోని డా.మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల, తార జూనియర్ కళాశాల మరియు అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన మొత్తం 786 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 732 మంది పరీక్షకు హాజరయ్యారు. 58 మంది గైర్హాజరయ్యారు. **మండపేట** పట్టణంలోని ఆరు పరీక్షా కేంద్రాలు ఏడిద రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిత్య, ఎంపిఎస్, విద్యావికాస్, విజ్ఞాన్, వైష్ణవి ఒకేషనల్ జూనియర్ కాలేజీలలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 1912, ఒకేషనల్ విద్యార్థులు 447 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా జనరల్ విద్యార్థులు 44, ఒకేషనల్ విద్యార్థులు 92 మంది మొత్తం గాను 136 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు గైరహాజరయ్యారు. తొలిరోజు సెకండ్ లాంగ్వేజ్ తెలుగు, హిందీ, సాంస్క్రిట్, ఒకేషనల్ విద్యార్థులు జనరల్ ఫౌండేషన్ కోర్స్ పరీక్షలను రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. **మామిడికుదురు** మొదటి రోజు ఇంటర్ పరీక్షలు కు 27మంది గైరాజర్ అయినారని తహశీల్దార్ ఎం. మెరికమ్మ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వజూనియర్ కళాశాల మరియు హై స్కూల్ నందు ఇంటర్ పరీక్షలు జరిగాయి.497మంది పరీక్షలు రాయవలసి ఉండగా 470మంది విద్యార్థులు పరీక్షలకు హజరైనరన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.**ఆలమూరు** మండలంలోని కొత్తూరు సెంటర్ జూనియర్, డిగ్రీ కాలేజ్ నందు ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనునాయక్ శుక్రవారం ఆయన సిబ్బందితో వచ్చి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీ ప్రిన్సిపల్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మండపేటల పరీక్షకు హాజరైన విద్యార్థులు

సాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

వంతుల వారీ విధానంతో సాగు నీరు అందటం లేదని, సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రైతులు తహశీల్దార్ కార్యా లయం ఎదుట 216వ జాతీయ రహదారి పై రాస్తా రోకో చేశారు. నగరం, పాశర్లపూడి, గెద్దాడ గ్రామాల్లో సాగు నీరు సమస్య తీవ్రంగా ఉందని, ఇరిగేషన్ అధికారుల తీరు పై ఆగ్రహం వక్యం చేశారు ప్రస్తుతం చిరు పొట్ట దశ లో ఉన్న తరుణం లో సాగు నీరు అందక చేలు నెర్రలు తీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ మెరికమ్మ కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమం లో కౌలు రైతు సంఘము కన్వీనర్ పీతల రామ చంద్ర రావు, రైతులు తాటికాయల ఉదయభాస్కర్, కె.సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో రైతుల రాస్తా రోకో

సిఎం సహాయ నిధి నుంచి రూ.5లక్షలు మంజూరు

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం 23 వార్డు నారాయణపేట కి చెందిన కల్లపల్లి కపా రాజశేఖర్ అనారోగ్యంతో హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకున్నాడు. సిఎం సహాయ నిధి ద్వారా కృపారాజశేఖర్‌కు నిధులు మంజూరు అయ్యాయి. మంజూరు అయిన రూ.5 లక్షల చెక్కును శనివారం మంత్రి విశ్వరూప్ క్యాంప్ కార్యాలయంలో రాజశేఖర్ కుటుంబసభ్యులకు అందజేశారు.

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న మంత్రి విశ్వరూప్

9న 'ద్రాక్షారామం'లో చంద్రబాబు సభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఈ నెల 9న ద్రాక్షారామంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని పార్టీ ఇంచార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం చంద్రబాబు జరపబోయే 'ప్రజాగళం' బహిరంగ సభ స్థలా వేదికను పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. సభకు అవసరమైన గ్రౌండ్ ఇక్కడ సమీపంలోని సాయిబాబా గుడి వద్ద కన్నడ తోట గ్రామానికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో నిర్వహిం చేందుకు అనువుగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతల సహకారం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ర్యాలి గ్రామంలో స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద నిర్మించిన శక్తి గణపతి ఆలయాన్ని దాతల సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు స్థలదాత మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ చింతా సూర్యచంద్రరావు శుక్రవారం తెలిపారు. బెంగళూరుకు చెందిన అన్నపూర్ణ శేఖర్, హైదరాబాదుకు చెందిన శక్తి గ్రూప్ అధినేత డివి మనోహర్ అబూదబీకి చెందిన రవిశేఖర్ సహకారంతో సుమారు రూ.50 వేల విలువ గల రేకు షెడ్, ఆలయానికి రంగులను వేయించారని తెలిపారు. ప్రతి శనివారం ర్యాలి సందర్శకులు ఎక్కువగా వస్తున్న దృష్ట్యా ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఉచిత అల్పాహార సేవ, శివరాత్రి రోజున భక్తులకు ఉచిత అల్పహారం వేసవి తాపానికి తట్టు కోవడానికి జ్యూసులు ఏర్పాటు చేశామన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సాగులో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంతో అధిక దిగుబడులు లాభాలు సాధించవచ్చునని ఎక్స్టెన్షన్ ఆఫ్ డిప్యూటీ డైరెక్టర్ డా.బి ముకుందరావు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జిల్లా కార్యాలయాల ఆవరణ లోని ఏరువాక కేంద్రం సమావేశపు హాలు నందు శుక్రవారం మార్టేరు సహాయ సంచాలకులు డాక్టర్ బి.శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ముకుంద రావు మాట్లాడుతు సాగులో లాభదాయకమైన వెదజల్లే పద్ధతులను అవలంబించి, మెళకువలు పాటిస్తే అధిక పలసాయాన్ని సాధించవచ్చున్నారు. డా శ్రీనివాస్ మాట్లాడుతూ ముంపు చిడలను తట్టుకునే ఎంటియు 1232,1239 వరీ రకాలను ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు అవసరమైన స్వల్ప కాలిక మరియు మధ్య కాలిక రకాలను ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో శాస్త్రవేత్త డా.పి బి.ప్రదీప్ కుమార్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.నాగేశ్వర రావు, షంషీ రాజశేఖర్, రామ్ మోహన్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న ఏరువాక శాస్త్రవేత్తలు

'చలో సిఎం క్యాంప్ ఆఫీస్' అణిచివేతపై ఖండన

ప్రజాశక్తి అమలాపురం

ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం శుక్రవారం విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన చలో సిఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని ఎక్కడికక్కడ అణచివేయడాన్ని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండించారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే అనేక పరిశ్రమలు వచ్చి నిరుద్యోగ యువతతకు ఉపాధి అవకాశాలు దక్కేవి. చదువు పూర్తయిన వారు వేరే రాష్ట్రాలకు ఉపాధి కోసం వెల్లవలసిన అవసరం ఉండేది కాదని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు చలో సీఎం క్యాంప్ ఆఫీస్ కు పిలుపు నిచ్చారన్నారు .అరెస్టయి మంగళగిరి పోలీస్టేషన్ లో ఉన్న ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాస్, జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వివి. లక్ష్మీనారాయణ, విద్యార్థి, యువజన సంఘాల నాయ కులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందో ళనకు మద్దతు తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామ కృష్ణను గృహనిర్బంధంచేయడం అప్రజాస్వామికమన్నారు.

తాళ్ల పాలంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీ బోస్ తదితరులు

ఎన్నికల్లో సూర్యప్రకాష్‌ను బలపరచాలని పిలుపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి తన కుమారుడైన పిల్లి సూర్య ప్రకాష్ ను బలపరచాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అభ్యర్థించారు. ఆయన శుక్రవారం రామచంద్రాపురం మండలంలోని తాళ్ల పొలం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో తన హయాంలో చేసిన పనులను ఈ సందర్భంగా బోస్ గుర్తు చేశారు. అదే విధంగా గ్రామ సమస్యలను అడిగి తెలుసు కున్నారు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన పనులను పరిష్కరిం చుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఆయన వెంట కట్టా సూర్యనారాయణ, పోలినాటి ప్రసాద్, గ్రామ సర్పంచి ఎంపిటిసి సభ్యుడు, తాళ్లపాలెం గ్రామ పెద్దలు పలువురు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

'పిజిఎం సీఫుడ్స్' యజమానికి రూ.5వేల జరిమానా

ప్రజాశక్తి-అమలాపురం

ఆక్వా, సీ ఫుడ్ వ్యర్థాలను పంట కాలువలోనికి వదులుతున్న పిజిఎం సీ ఫుడ్స్ యజమానికి అధికారులు శుక్రవారం రూ. 5వేలు జరిమానా విధించారు. అమలాపురం మున్సిపాలిటీ పరిధిలోని '9వ 'వార్డ్ లోని ఎర్ర వంతెన దిగువున ఉన్న పిజిఎం సీ ఫుడ్స్ వారు రహదారిని తొలచి గొట్టాలను అమర్చి నేరుగా ఆక్వా వ్యర్థాలను పక్కనే ఉన్న గోదావరి తాగు, సాగు నీటి పంట కాలువలోనికి గత కొన్ని రోజులుగా విడుదల చేస్తున్నారు. దీంతో ఇంచార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ చింతా నాగేంద్ర ప్రసాద్, శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రెటరీ బండి వీరన్న తనిఖీ చేశారు. నీటిని కలుషితం చేస్తున్న కారణంగా వెంటనే యాజమాని 'పాలేపు నరసింహ స్వామి'కి రూ.5వేలు జరిమానా విధించారు. పంట కాలువలోకి అమర్చిన గొట్టాలను ధ్వంసం చేయించారు. ఎవరైనా చెత్తను కాలువలలో పడవేసినా, వ్యర్థాలను గొట్టాలు ద్వారా పంట కాలువలోకి వదిలినా ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ చట్టం -2016 మరియు జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు ప్రకారం కఠినంగా శిక్షించి, భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

పిజిఎం సీఫుడ్స్

జిల్లా కోర్టు మంజూరుపై హర్షం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణానికి జిల్లా కోర్టు మంజూరు కావడంపై బార్‌అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గత 25 ఏళ్లుగా జిల్లా కోర్టు ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ అది నేటికీ సాకారం అయిందని బార్ ఆసోసియేషన్ సహాయ కార్యదర్శి న్యాయవాది చిన్నం వీరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ప్రజాశక్తితో మాట్లాడుతూ రామచంద్రపురం లో సబ్ కోర్టు ఉందని అయితే జిల్లా కేసులకు రాజమహేంద్రవరం జిల్లా కోర్టుకు వెళ్ళవలసి వచ్చేదన్నారు. 2019లో జిల్లా కోర్టు మంజూరైనప్పటికీ అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని, స్థానిక మంత్రి వేణు కషితో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ జిల్లా కోర్టు మంజూరు జీవో విడుదల చేసినట్లు ఆయన వివరించారు. జిల్లా కోర్టు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చిన సిఎం జగన్‌కు దీనికి కషిచేసిన మంత్రికి బారు అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్, కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాద్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 15 కల్లా జిల్లా కోర్టు ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా వారు వివరించారు.

ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-రాజోలు

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నిల్లో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వర రాజు వర్మ అన్నారు. శుక్రవారం ములికిపల్లిలో టిడిపి నాయకులు అనుచూరి పురుషోత్తం ఇంటి వద్ద జరిగిన విలేకరుల సమావేశానికి భూపతిరాజు ఈశ్వర రాజు వర్మ, మాజీ ఎంఎల్‌సి రుద్రరాజు పద్మరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా సాయిబాబు రాజు వర్మ మాట్లాడుతూ పొత్తు ధర్మంలో భాగంగా రాజోలు సీటు జనసేనకు కేటాయిస్తున్నామని చంద్రబాబు చెప్పారని అన్నారు. ఆయన ఆదేశాల మేరకు టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలుపించుకునేందుకు నియోజకవర్గ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రుద్రరాజు పద్మ రాజు మాట్లాడుతూ.గొల్లపల్లి సూర్యారావు చంద్రబాబు, లోకేష్‌పై చేసిన వాఖ్యలు హాస్యాస్పద మన్నారు. పలువురు నేతలు మాట్లాడుతూ గొల్లపల్లి టిడిపిని వీడి వెళ్లిపోవడంతో ఇంతకాలం గొల్లపల్లి కారణంగా పార్టీకి దూరంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో బత్తుల రాము,జగడం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చొప్పెల్లలో సిసి రోడ్డుకు భూమి పూజ

ప్రజాశక్తి-ఆలమూరు

రూ.6.50 లక్షలతో మండలంలోని చొప్పెల్ల నాగిరెడ్డి నగర్ లోని గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధిలో పంచాయతీ గ్రాంటుతో శుక్రవారం సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఇందులో మూడు కల్వర్టులు, 105 మీటర్ల సిసి రోడ్డు పనులు చేపట్టారు. సుదీర్ఘ కాలం తరువాత సిసి రోడ్ వేస్తున్నందుకు నాగిరెడ్డి నగర్ నివాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, సర్పంచ్ దంగేటి చంద్రకళబాపనయ్య, వైసిపి నాయకులు తోరాటి రాంబాబు, జాంపోలు మాణిక్యం, ఉపసర్పంచ్ తోరాటి దుర్గారావు, కార్యదర్శి శ్యామ్ సుందర్ ఇంజనీరింగు అసిస్టెంట్ తోరాటి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న సర్పంచ్ చంద్రకళ, బాపనయ్య

అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

పజాశక్తి-అమలాపురం రూరల్

ఈదరపల్లి గ్రామానికి చెందిన మద్దింశెట్టి రాంబాబు రోడ్డు పక్కన చిన్న హోటల్ నిర్వహిస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. ఇటీవల గ్యాస్ లీక్ అయి అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరిగి హోటల్ కాలిపోయింది. దాంతో రాంబాబు కుటుంబం నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సూరపరెడ్డి సురేష్ శుక్రవారం పెదగాడవిల్లి గ్రామానికి చెందిన కల్వకొలను సూర్యనారాయణమూర్తి, కుమారి దంపతుల మనవడు అవ్యాన్స్ నారాయణ పుట్టినరోజు సందర్భంగా బాబు తల్లిదండ్రుల సహకారంతో నెలకు సరిపడే నిత్యావసరాలు లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫౌండేషన్ ఫౌండర్ కొలిశెట్టి తాతాజీ చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో చీకట్ల కిరణ్, ఆర్యే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

'సేవామిత్ర'లకు అభినందన

ప్రజాశక్తి-రామచంద్రపురం

గ్రామాల్లో సేవలందిస్తున్న సేవా మిత్రులకు ప్రభుత్వం నగదు పురస్కారాలు అందిస్తూ ప్రోత్సహిస్తుందని ప్రతిభ కనబరిచిన వారు సేవా మిత్ర అవార్డులు గెలుచుకోవడం సంతోషదాయకమని వెంకటాయ పాలెం సర్పంచ్ యల్లమెల్లి సతీష్ కుమారి అన్నారు. సిఎం జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన గ్రామ సచివాలయం వ్యవస్థలో వివిధ సేవలందిస్తున్న గ్రామ వాలంటీర్ల ను ఆమె అభినందించారు. అవార్డు ద్వారా రూ.15 వే నగదు జమ చేసినందుకు గ్రామపంచాయతీ వద్ద జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ఎపి ఐడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, ఉప సర్పంచ్ గంధం బుజ్జి, సచివాలయం కన్వీనర్ దడాల రవికుమార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సర్పంచ్ సతీష్ కుమారి ఆధ్వర్యంలో సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం కామనగరువు గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ అధ్యక్షతన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనచేశారు. జిజిఎంపి నిధులతో విక్టోరియా పేట నందు రూ.5 లక్షలతో సిసి రోడ్డు, ముక్తిదాము వద్ద రూ .10లక్షలతో సిసి డ్రెయిన్, రవనం పుంత వద్ద రూ .5 లక్షలతో సిసి రోడ్డు మరో రూ .5లక్షలతో పైపులైను, పసిడి చెరువు వద్ద సిసి డ్రెయిన్ నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన చేశారు. అనంతరం తమ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్ దంపతులను విక్టోరియా పేట ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమమునకు ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి బాబు, జెడ్‌పిటిసి సభ్యులు పందిరి హరి రామ గోపాల్, ఎంపిటిసి మెండు గంగాభవాని, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, వార్డు సభ్యులు, వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న కామనగరువు సర్పంచ్ తదితరులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి వంతెన సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కాకినాడ వైపు నుంచి వస్తున్న కారు, యానాం వైపు నుంచి కాకినాడ వెళుతున్న బైకు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బైకుపై ఉన్న సామర్లకోట మండలం హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన బచ్చుల రాహుల్ (27) అక్కడికక్కడే మరణించాడు. కాకినాడ సర్పవరానికి చెందిన బల్ల సునీల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని స్థానికులు 108లో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కోరంగి ఎస్ఐ రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మీనానగరం గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం పేకాడుతున్న ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. వారి నుంచి రూ.4,100 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

4.5 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - గోపాలపురం

అక్రమంగా లారీలో తరలిస్తున్న 4.5 కేజీల గంజాయిని జగన్నాథపురం చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగన్నాథపురం చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టామన్నారు. వీటిని చూసి పారిపోవడానికి ప్రయత్నించిన గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నట్లు తెలిపారు. విశాఖ జిల్లా నుంచి కర్ణాటక రాష్ట్రానికి వెళుతున్న లారీలో ఇద్దరు వ్యక్తులు రెండు బ్యాగుల్లో నాలుగున్నర కేజీల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. గంజాయిని సీజ్ చేసి అరెస్టు చేశామని తెలిపారుర. సిఐ పి.బాలసురేష్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్ఎస్ఎస్‌తో సేవా గుణం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా గుణం పెంపొందడంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు అన్నారు. స్థానిక మహారాణి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 5 ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీలోని మున్సిపల్ పాఠశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్య చౌదరి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సేవా శిబిరాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక దృక్పథం, సామాజిక పరిశీలనా జ్ఞానం పెంపొందుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మేడిశెట్టి తాతాజీ మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేది వరకు ఈ సేవా శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ సభలో హెచ్ఎం జివివి.సత్యనారాయణ, ఎస్.రామారావు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

పరిశ్రమల ఏర్పాటు, యువతకి ఉపాధి అవకాశాలే లక్ష్యంగా పని చేస్తామని వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. స్థానిక సుధా ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' సభలో ఆయన ప్రసంగించారు. పెద్దాపురం వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో చీకట్ల కిషోర్, జక్కంపూడి గణేష్, దవులూరి సుబ్బారావు, అయ్యరక ఆవాల రాజేశ్వరి, లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోసెస్, ఎంపిపిలు పెంకే సత్యవతి, బొబ్బరాడ సత్తిబాబు, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరిగేలా సిబ్బంది కృషి చేయాలని రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనే సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లకు పలు అంశాలపై నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో సిబ్బంది తమ పనులు పక్కన పెట్టి ఎన్నికల విధుల్లో పూర్తిగా బాధ్యులవ్వాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పూర్తిగా పాటించాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదన్నారు. సెక్టార్ అధికారులకు, ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఎటువంటి ఫిర్యాదులు అందినా 10 నిమిషాల్లో ఎన్నికల కమిషన్‌కు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు జాన్ కెనడి, సీతారామారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రపంచ బ్యాంకు ఆర్థిక సాయంతో 'ర్యాంప్' స్కీమ్

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

సూక్ష్మ, చిన్న మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్‌ల పని తీరును మెరుగుపర్చి, అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం ప్రపంచబ్యాంకు ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం "పనితీరును మెరుగుపరిచి వేగవంతం చేయడం" అనే (ర్యాంపు) స్కీమును ప్రకటించిందని జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు సర్వేకి సంబంధించిన కర పత్రాన్ని ఆమె ఆవిష్కరిం చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలశాఖ ఆధ్వ ర్యంలో ఈ సర్వే స్కీములు గత నెల 14వ తేదీన ప్రారంభించి అదే రోజున ఏపీ యమ్.యస్.యమ్.ఈ. వన్ అనే ఏకీకత పోర్టల్ ను కూడా ప్రారంభించారన్నారు.. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి కె సి ప్రసాద్, తదిత రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం కామనగరువు ఆదిత్య స్కూల్లో శుక్రవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అందించేందుకే ఆదిత్య విద్యా సంస్థ ఎనలేని కృషి చేస్తుందని అమలాపురం కామనగరువు ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ రాంప్రసాద్ పేర్కొన్నారు. ఆదిత్య లో అకడమిక్ ఫైర్ అవిన్యా 2024 ది కల్చరల్ ఎక్స్పో ప్రిన్సిపల్ రామ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విద్యార్థి విజ్ఞాన్ మంథన్ స్టేట్ కోఆర్డినేటర్ పివిఎల్ఎన్.శ్రీరామ్, సీనియర్ ఫిజిక్స్ ఫాకల్టీ జెడ్‌పి హైస్కూల్ గొల్లవిల్లి ఎవి.రామకష్ణ విచ్చేశారు. తొలుత ముఖ్య అతిధులు చేతులమీదుగా జ్యోతిప్రజ్వలన కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ రామప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ దే విశిష్టతను, అకడమిక్ ఫెయిర్ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిదులు శ్రీరామ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ప్రశ్నించడమే సైన్స్ యొక్క ఆవిర్భావానికి కారణమని సైన్స్ ను ఎంత అర్థం చేసుకున్నప్పటికీ ఇంకా తెలుసుకోవాల్సింది చాలా ఉంటుందనీ అన్నారు. మరొక విశిష్ట అతిధి రామకష్ణ పిల్లలకు జాతీయ సైన్స్ దినోత్సవం ఆవిర్భావం సర్ సివి. రామన్ రూపొందించిన రామన్ ఎఫెక్ట్ యొక్క ఉపయోగాలను విద్యార్థులకు విశదీకరించారు. తరువాత విశిష్ట అతిధుల చేతులమీదుగా అకాడమిక్ ఫెయిర్ అవిన్యా 2024 ప్రారంభించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన లో మొత్తం 224 ప్రాజెక్ట్ విద్యార్థులు ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమం లో పాల్గొంటున్న విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శతి రెడ్డి, కాలేజీ ప్రిన్సిపల్ చలపతి రావు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

ఆదిత్య విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రాజెక్ట్‌లను తిలకిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

రాజోలులో భారీ అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు వశిష్ఠ గోదావరి పుష్కర ఘాట్ సమీపంలో గ్రంధి నాగ వెంకట సుబ్బారావు కు చెందిన కనకం ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్స్‌లో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు రూ.50 లక్షల విలువ చేసే కిరాణా, ఫ్యాన్సీ సరుకులు పూర్తిగా కాలి దగ్ధం అయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో రాజోలు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించినా ఫైర్ ఇంజన్ డ్రైవర్ లేని కారణంగా పాలకొల్లు నుంచి, ఒఎన్‌జిసి నుంచి ఫైర్ ఇంజిన్లు రప్పించారు. అప్పటికే షాపు రెండో అంతస్తులోకి మంటలు వ్యాపించి సరుకులన్నీ పూర్తిగా కాలి బూడిదయ్యాయి.జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్.పార్థ సారథి, పాలకొల్లు అసిస్టెంట్ డిస్టిక్ అగ్నిమాపక అధికారి, రాజోలు ఇంఛార్జి అగ్నిమాపక అధికారి బి.బాలకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. షార్క్ సర్క్యూట్ కారణంగానే ఈప్రమాదం జరిగిందని అన్నారు.

దగ్ధమవుతున్న ఫ్యాన్సీ, జనరల్ స్టోర్

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ'

పజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. **మండపేట** పట్టణంలోని 2,3 వార్డులో 'బాబు ష్యూరిటీ. భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబుతో కలిసి ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సిఎం జగన్ సిద్ధం పేరుతో సభలు పెట్టి అసత్యాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ తెచ్చిన అనేక సంక్షేమ పథకాలను సిఎం జగన్ రద్దు చేశారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **ఆలమూరు** పెదపళ్ళలో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పార్టీ యువ నాయకుడు బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లిప్రచార పత్రాలను అందించారు. టిడిపి, జనసేన ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టబోయే అభివృద్ధి పథకాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల

4వ వార్డులో గడప..గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణం లోని 4 వ వార్డు లో శుక్రవారం 'గడప..గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎం జగన్ చేస్తున్న అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకి వివరించారు. త్వరలో రాబోతున్న ఎన్నికల్లో మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపి ని అత్యధిక గెలిపించాలని ఆయన కోరారు. 1వ తేదీన ఆరు గంటలకే పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసిపియేనని ఆయన వ్యాఖ్యానించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్పర్సన్ కొలమూరి శివాజీ , చింతపల్లి నాగేశ్వరావు, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, కౌన్సిలర్ పాలపర్తి పావని మధు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పిల్లి సూర్యప్రకాష్

జిజిహెచ్ పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 27వ రోజు పోరాటంలో భాగంగా కాకినాడలోని పిఎఫ్ ఆఫీస్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయ్ కుమార్ మాట్లాడారు. జిజిహెచ్‌లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికుల పిఎఫ్ విషయంలో కాంట్రాక్టర్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చట్ట ప్రకారం రూ.16 వేల వేతనం ఇవ్వాలని జిఒ ఉన్నా, ఆ జిఒ ప్రకారం వేతనం ఇస్తున్నానని చెప్తూ కార్మికులు వాటా యజమాని వాటా పిఎఫ్ కటింగ్‌ను కార్మికుల జీతం నుంచే కట్ చేసి పిఎఫ్ ఖాతాకు జమ చేస్తున్నారన్నారు. దీనివల్ల ఒక్కొక్క కార్మికుడూ రూ.1600 వరకు కోల్పోతున్నారని చెప్పారు. తక్షణమే పిఎఫ్ అధికారులు యజమాని చెల్లించవలసిన పిఎఫ్ వాటాను యజమాని సొమ్ము నుంచి చెల్లించే విధంగా కార్మికులు జీతం నుంచి చెల్లించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఈ పోరాటాన్ని ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. మార్చ్ 5వ తేదీ నుంచి సమ్మె చేయడానికి కూడా సిద్ధపడుతున్నామన్నారు. అనంతరం పిఎఫ్ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో రమేష్, వివిఎస్.కుమార్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -కరప

ఐదేళ్ల వయసు ఉన్న పిల్లలకు తల్లిదండ్రులంతా మార్చి 3న పల్స్ పోలియో సందర్భంగా డ్రాప్స్ వేయించాలని వైద్యాధికారులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాస్ నాయక్ కోరారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం మార్చి 3న 'పల్స్ పోలియో చుక్కలు' కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్ల వయసు వరకు ఉన్న పిల్లల కోసం రెండు పోలియో చుక్కలు నోటి ద్వారా వేయించడం వల్ల పోలియోను నివారించవచ్చున్నారు. హైరిస్క్ ప్రాంతాలైన కారిపల్లి ఇటుకబట్టీల వద్ద, గొడ్డటిపాలెం, ఇటుక బట్టీల వద్ద, పెనుగుదురు బ్రిడ్జి వద్ద వలస వచ్చిన వారు, ఉప్పలంక వద్ద మొండిలో పడవలపై ఉన్న వారి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని అన్నారు.

20 వరకూ ఇంటింటా సర్వే

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎంఎస్ఎంఇ గుర్తింపు కోసం మార్చి 1 నుంచి 20 వరకూ ఇంటింటా సర్వే నిర్వహించనున్నామని కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. ర్యాంప్ స్కీములో భాగంగా తయారీ, సేవ, వాణిజ్య రంగాల్లోని అన్ని ఎంఎస్ఎంఇలను గుర్తిస్తామన్నారు. సర్వే ద్వారా సేకరించిన డేటా డిజిటల్ ప్లాట్ ఫామ్ లోనికి తీసుకువచ్చి ఎపి ఎం ఎస్ఎంఇ-1 పోర్టల్‌కు అనుసంధానిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాల్లో వార్డ్ అమెనిటీ సెక్రటరీస్ ఆధ్వర్యంలో ఈ సర్వే జరుగుతుందన్నారు. ఈ సర్వేను పట్టణ గ్రామీణ ప్రాంతాల అధికారుల పర్యవేక్షణ చేస్తారని జిల్లా పరిశ్రమల అధికారి బి.వెంకటేశ్వరరావు తెలి పారు. వాలంటీర్ల ద్వారా సేకరించిన డేటా ఎంట్రీ చేసేం దుకుకమిషనర్లు,ఎంపిడిఒలకుఆదేశాలుజారీ చేశామన్నారు.

ఘనంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని చింతలూరులో జరుగుతున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పారిశ్రామిక వేత్తలు వంక అన్నవరం (సత్యానారాయణ) దంపతులు, వంటిపల్లి పాపారావు దంపతులు, వట్టికూటి సతీష్ దంపతులచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దంపతులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొనగా ఆలయ కమిటీ, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు యాత్రికులు సుమారు 3000 మందికి అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం గరుడ వాహనంపై నిర్వహించిన స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

పాల్గొన్న సత్యానందరావు దంపతులు

పట్టణంలో బిసివై కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) ఎన్నికల కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించింది. పార్టీ అభ్యర్థి బర్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నియోజకవర్గంలోని ప్రజలందరికీ తాను అందుబాటులో ఉండే విధంగా పట్టణం మధ్యలో తన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తమ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని సందర్శించేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు పురజనులు అందరూ ఆహ్వానితులేనని ఆయన అన్నారు. పట్టణవాసులు పార్టీ ఎన్నికల కార్యాలయానికి విచ్చేసి ఎల్లవేళలా ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చని అన్నారు. 40 రోజులుగా బిసివై ప్రచార ఆటోలను ప్రతి దినం రామచంద్రపురం నియోజకవర్గంలోని వివిధ పల్లె ప్రాంతాలకు పంపించి ఎన్నికల ప్రచారం జరిపిస్తున్నట్లు శ్రీనివాస్ తెలియజేశారు.

పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్ తదితరులు

CHANGE OF NAME

I, undersigned **Gundabathula Srini Govindarao** (Old Name) S/o. Late Koteswararao, R/o.D.No.2-185, Kommulavaripalem, Pedapatnam lanka, Mamidikuduru Mandal changing my name from **Gundabathula Srini Govindarao** (Old Name) to **Gundabattula Srini Govindarao** (New Name) shall Hence forth I am being called as **Gundabattula Srini Govindarao** (New Name) for all purposes.

CHANGE OF NAME

I, undersigned **Gundabathula Setamahalakshmi** (Old Name) W/o. Srini Govindarao, R/o. D.No. 2-185, Kommulavaripalem, Pedapatnam lanka, Mamidikuduru Mandal changing my name from **Gundabathula Setamahalakshmi** (Old Name) to **Gundabattula Sita Maha Lakshmi** (New Name) shall hence forth I am being called as **Gundabattula Sita Maha Lakshmi** (New Name) for all purposes.

పట్టాదారు పాస్‌బుక్ పడిపోయినది

పూసల ప్రకాశం, S/o. వీర్రాజు అను నాకు గొల్లప్రోలు మండలం, తాటిపర్తి గ్రామంలో సర్వే నెం. 153-2ఐ లో పట్టా నెం. 971లో 0.55 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. సదరు భూమికి చెందిన **పట్టాదారు పాస్‌బుక్ నెం. 04219-080547** ను ది. 08-01-2024వ తేదీన మా ఇంటి నుండి గొల్లప్రోలు తహశీల్దార కార్యాలయానికి నేను ద్విచక్ర వాహనంపై కవరులో పెట్టుకొని వెళ్ళుచుండగా సదరు పట్టాదారు పాస్‌బుక్ పెట్టిన కవరు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

ఇట్లు: **పూసల ప్రకాశం, S/o. వీర్రాజు, డోర్ నెం. 3-1-35, కృష్ణుడి గుడి వీధి, తాటిపర్తి గ్రామం, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9949727684**

ఐ.డి. కార్డు పడిపోయినది

పిఠాపురం మండలం, వెల్దుర్తి గ్రామానికి చెందిన బస్వా రాజా, S/o. సూరిబాబు అను నేను HDFC HallMark Finance Services రాజమహేంద్రవరంలో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాను. ది. 26-2-2024వ తేదీన పిఠాపురం నుండి మా ఇంటికి వెళ్ళుచుండగా సదరు సంస్థ ఐ.డి. కార్డు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

ఇటు: **బస్వా రాజా, S/o. సూరిబాబు, వెల్దుర్తి గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా, సెల్: 90143 03554**

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. 120/2022

Between:

కాశి రజనికుమారి -పిటీషనరు

Vs

కాశి రాంప్రసాద్, S/o. భూషణం, వయస్సు 45 సం॥లు, డో.నెం. 2-41, పల్లాలమ్మ గుడి, గాడిలంక, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. -రెస్పాండెంటు

యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, పై నెంబరు పిటీషనులో పిటీషనరు రెస్పాండెంటుకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా తెలియచేయుచున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **దివి. 18-03-2024 సం॥ తేదీన ఉదయం 10.30 గం॥** లగాయితు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

పెనుమాల ప్రకాశరావు

అమలాపురం అడ్వకేట్, అమలాపురం

ది.01-3-2024 సెల్: 9949085747

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 27/2022 in O.S. 193/2021

Between:

కలిగట్ల నాగేశ్వరరావు ***...Decree Holder***

Vs

భీముని నారాయణమ్మ ***...Judgement Debtor***

వేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని **ది. 28-03-2024వ తేదీన ఉదయం 10.30 నిమిషముల** లగాయితు పై కోర్టులో వేలం వేయబడును. కావలసినవారు డిక్రీ హోల్డర్‌ని కాని, వారి తరపు అడ్వకేట్ వారి ఆఫీస్ నందు కాని లేక పై కోర్టులో కాని వివరములు తెలుసుకొని పాడుకోవచ్చును.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ పరిధిలో గల జగ్గంపేట మండలం, జగ్గంపేట గ్రామపంచాయతి పరిధిలో గల జగ్గంపేట గ్రామం తాలూకు సర్వే నెంబర్ 286/1 మరియు 286/2 లలో ప్లాటు నెంబర్ 12రు చ॥గ॥ 156 లేక చ॥మీ॥ 130-13లు ఖాళీ నివేశన స్థలము అందులో గల పాత డోరు నెంబర్ 2-134రు, మరియు కొత్త డోరు నెంబర్ 2-144, పంచాయతీ అసెస్మెంట్ నెం. 497రు గల ఆర్‌సిసి స్లాబ్ డాబా బిల్డింగ్‌కు హద్దులు మరియు కొలతలు.

తూర్పు: నైనపు మరిడయ్య గారి స్థలం - 31 1/2 అడుగులు. **దక్షిణం:** వైభోగుల వీరబాబు గారి స్థలం - 45 అడుగులు. **పడమర:** పన్నెండు అడుగులు వెడల్పు గల రోడ్ - 31 అడుగులు. **ఉత్తరం:** పక్కుర్తి రాము గారి స్థలం - 45 అడుగులు.

సదరు హద్దుల మధ్యస్తమైన చ॥గ॥ 156లు ఖాళీ నివేశన స్థలము, అందలి ఆర్.సి.సి. డాబా బిల్డింగ్ మరియు అన్ని విధములైన ఈజిమెంటరీ హక్కులతో సహా.

D.Hr. కిమ్మత్తు: రూ. 10,00,000/-

అమీనా కిమ్మతు: రూ. 20,00,000/-

J.Drs. కిమ్మత్తు తెలుపలేదు.

దారా శ్రీనివాస్, అడ్వకేట్

డోరు నెంబర్: 5-138, సుభాష్‌వీధి

జగ్గంపేట, సెల్: 9848222455

మహారాజశ్రీ రాజమండ్రి 9వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 774/2023, I.A. 1026/22
O.S. 125/2010

Between:

నల్లమిల్లి వీరవెంకట సుబ్బారెడ్డి -పిటీషనరు

AND

బొడెపు శ్రీనివాసు (died) LRS

R-4: బొడెపు అపర్ణ, D/o. late శ్రీనివాసు, డో.నెం. 79-2/5, తిలక్ రోడ్డు, రాజమండ్రి. *-రెస్పాండెంటు/R4*

పై నెంబరు I.A. 774/2023 గ్రంథములో శ్రీ కోర్టు వారు Pass చేసిన ఆర్డరు ప్రకారం 4వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు LR పిటీషనులో నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషను ద్వారా R4 అయిన బొడెపు అపర్ణకు శ్రీ కోర్టు వారు నోటీసు అని ఆర్డరు వేసినారు. కావున బొడెపు అపర్ణ గారు **ది. 13-3-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గంటలకు** 9వ జిల్లా కోర్టులో హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.వి.రామచంద్రరావు

పిటీషనరు అడ్వకేటు

రాజమండ్రి రాజమండ్రి

01-3-2024 సెల్:9397906929

మహారాజశ్రీ రాజమండ్రి 9వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 775/2023, I.A. 1027/22
O.S. 126/2010

Between:

నల్లమిల్లి బుచ్చిరెడ్డి -పిటీషనరు

AND

బొడెపు శ్రీనివాసు (died) LRS

R-4: బొడెపు అపర్ణ, D/o. late శ్రీనివాసు, డో.నెం. 79-2/5, తిలక్ రోడ్డు, రాజమండ్రి. *-రెస్పాండెంటు/R4*

పై నెంబరు I.A. 775/2023 గ్రంథములో శ్రీ కోర్టు వారు Pass చేసిన ఆర్డరు ప్రకారం 4వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు LR పిటీషనులో నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషను ద్వారా R4 అయిన బొడెపు అపర్ణకు శ్రీ కోర్టు వారు నోటీసు అని ఆర్డరు వేసినారు. కావున బొడెపు అపర్ణ గారు **ది. 13-3-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గంటలకు** 9వ జిల్లా కోర్టులో హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.వి.రామచంద్రరావు

పిటీషనరు అడ్వకేటు

రాజమండ్రి రాజమండ్రి

01-3-2024 సెల్:9397906929

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

G.O.P. 81/2023

మధ్య:

బాకి త్రివేణి, వగైరాలు -పిటీషనర్లు

AND

బాకి గీతా గాయిత్రి -రెస్పాండెంటు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, బాకి త్రివేణి గారు వారిని ఇందులోని 3 మరియు 4 మైనరు పిటీషనర్లుకు గార్డియన్‌గా నియమించి వారి ఆస్తులను మైనర్లు ప్రయోజనార్థం అమ్ముటకు పర్మిషన్ ఇప్పించుమని కోరి ప్రార్థించుచూ GOP 81/2023 గా పిటీషను దాఖలు చేసినారు. ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న **ది. 25-3-2024 ఉదయం 10.30 నిమిషములకు** కాకినాడ 6వ జిల్లా కోర్టులో హాజరు అయి తెలుప వచ్చును. లేనిచో ఏ అభ్యంతరములు లేనట్లుగా పరిష్కరింపబడునని తెలియజేయడమైనది.

వై.శ్రీరాములు

కాకినాడ అడ్వకేట్, కాకినాడ

29-2-2024 సెల్: 9701857162

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

ARBEP No.248 of 2022 In AC No: 1073 of 2012

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.

Vs

Gudemellanka Srinivasa Rao & another ...JDrs

JDr No.1: Gudemellanka Srinivasa Rao, S/o.Basava Raju, D.No:1-67, Mattaparru, Malikipuram

JDr No.2: Manda Pullaiah, S/o.Sampada Rao, D.No:1-67, Mattaparru, Malikipuram

The above named D Hr company has instituted the above ARB.EP 248/2022 against you, and the same stands posted to **22-03-2024 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R. Vidya Sankaram

Amalapuram Advocate, Amalapuram

Dt.01-03-2024 98492 93793

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

ARBEP No.250 of 2022 In AC No: 509 of 2011

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.

Vs

Nitipudi Subbarayudu & another ...JDrs

JDr No.1: Nitipudi Subbarayudu, S/o.Nageswara Rao, D.No:1-243/1, Razole.

JDr No.2: Nitipudi Venkateswara Rao, S/o.Sampada Rao, D.No:1-242, Razole.

The above named D Hr company has instituted the above ARB.EP 250/2022 against you, and the same stands posted to **11-03-2024 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R. Vidya Sankaram

Amalapuram Advocate, Amalapuram

Dt.01-03-2024 98492 93793

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

ARBEP No.27 of 2021 In AC No: 324 of 2019

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.

Vs

Medicherla Naga Babu & another ...JDrs

JDr No.1: Medicherla Naga Babu, S/o.Madhava Rao, D.No:5-25, Ramarajulanka, Malikipuram (M).

JDr No.2: Kandhula Venkata Surya Prasad, S/o.Naga Bhushanam, D.No:7-174, Sivalayam Road, Ramarajulanka, Malikipuram (M).

The above named D Hr company has instituted the above ARB.EP 27/2022 against you, and the same stands posted to **11-03-2024 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any,failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R. Vidya Sankaram

Amalapuram Advocate, Amalapuram

Dt.01-03-2024 98492 93793

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, రాజమండ్రి వారి కోర్టులో

O.S. 76/22

Between:

Sanku Surendra Rao and Others ***...Plaintiffs***

AND

Konala Prathapa Reddy and Others ***...Defendants***

To:

1. Konala Prathapa Reddy, S/o. Anjaneya Reddy, Flat No. 2/12, Ashok Nagar, Door No. 57, Chennai. ***...1st Defendant***

2. Chintakayala Lakshmi Durga, W/o. Subba Rao, Flat No. S-3, Bhanu Towers, Jawaharlal Nehru Road, Rajahmundry. ***...4th Defendant***

3. Puvaladas Bhaskara Naga Durga Gangadhar, S/o. Venkata Rao, Prasanthi Nagar, Kondapur Police Academy, Serilingampalli, Rangareddy Dist., State of Telangana. ***...5th Defendant***

పై నెంబరు దావాలో 1, 4, 5 ప్రతివాద్లు అయిన మీకు దావా సమన్లు అమలు జరుగు నిమిత్తం **18-3-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది.** ఈ దావా విషయమై మీకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో వాయిదా రోజున **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి శివరామ శశిభూషణ్
అడ్వకేట్లు, రాజమండ్రి